# యాదృచ్ఛికం



మల్లాది వెంకట కృష్ణమూర్తి

గంగరాజు కారోజు ఎదురయిన సమస్య కొత్తదేంకాదు. బాగా పాతదే. గంగరాజు ఆఫీసర్ ఆ ఆఫీసుకు బదిలీఅయి వచ్చినంత పాతదా సమస్య. ప్రతీసారి ఆ సమస్యకి ఏదో ఓ పరిష్కారం దొరుకుతూనే వుంది గంగరాజుకి.

అంత పెద్ద సమస్య కాకపోయినా, ఒకోసారి అది కొండంత సమస్యగా అనిపిస్తూంటుంది గంగరాజుకి.

అడిగినప్పుడు, అడిగినంత సెలవుమంజూరు చెయ్యడు గంగరాజు ఆఫీసర్. తను ఆఫీసర్‌గా గుర్తింపబడాలంటే, సెలవు మంజూరు చేయకుండా తను ఆఫీసరనే నిజాన్ని గుర్తుచేయాలనుకునే స్వభావం ఆయనది, బహుశ.

దగ్గిరే ఉన్న అజంతా, ఎల్లోరాలని, నాలుగైదు రోజులు బొంబాయిని చూడాలని సంసిద్ధమయ్యాడు గంగరాజు. కేవలం ఆరు రోజులే కాబట్టి సెలవు దొరకకపోతుందా అనే ధీమాతో అన్ని ప్రయత్నాలు చేసేసాడు, రైల్వే టిక్కెట్ రిజర్వేషన్‌తో సహా.

గంగరాజు సెలవ అడగబోయే ముందురోజె మరొకతను సెలవడిగితే, రెండురోజులుకూడా సేంక్షన్ చేయలేదా దుర్మార్గపు ఆఫీసర్. గంగరాజు గుండెల్లో రాయి పడ్డట్టయింది.

మామూలు పరిస్థితులలో సెలవు ఇవ్వడని గ్రహించాడు గంగరాజు. స్వంత వూరునుంచి దొంగ 'సెలవు టెలిగ్రాం' తెప్పించే వ్యవధి కూడా లేదు. తీవ్రంగా ఆలోచించాడు గంగరాజు.

మర్నాడు వుదయం నేరుగా టెలిగ్రాఫ్ ఆఫీస్‌కి వెళ్ళి, అక్కడ పనిచేసే ఓ పాత పరిచయస్థుడి స్నేహితుడిని కాళ్ళా వేళ్ళా బతిమాలి, తన వూరునుంచి టెలిగ్రాం వచ్చినట్లుగా ఇంటి చిరునామాకి, ఓ టెలిగ్రాం తయారు చేయించుకున్నాడు.

ఎర్ర కాగితంమీద అంటించిన తెల్ల కాగితపు పీలికలమీద, 'ఫాదర్ సీరియస్. స్టార్ట్ ఇమ్మీడియట్లీ' అన్న వార్తని, తన సెలవు అప్లికేషన్‌కి జతచేసి పంపించాడు ఆఫీసర్ గదిలోకి.

సెలవు మంజూరయింది. ఆఫీసర్ ఏకళనున్నాడో, 'గుడ్‌లక్' అనికూడా వ్రాసాడు. ఎగిరి గంతేసాడు గంగరాజు. వారంరోజులు ఇక ఆఫీస్‌మొహం చూడక్కరలేదు.

గంగరాజు ముందు అనుకున్న విధంగా, అజంతా, ఎల్లోరా, బొంబాయి చూశాడు. తనతో తీసుకెళ్ళిన కెమేరాతో నాలుగురీళ్ళు ఫోటోలు తీశాడు, రీలుకి పన్నెండు ఫోటోలు చొప్పున.

శుక్రవారంనాడు బొంబేలో, దీపాలు పెట్టేవేళ, గేట్ వే ఆఫ్ ఇండియా దగ్గర, వర్షం పడుతూంటే తలదాచుకుని, లైట్లతో వెలిగిపోతున్న తాజ్‌మహల్ హోటల్‌ని చూస్తూంటే ఎవరో గంగరాజు భుజంమీద చేయివేసి తెలుగులో పలకరించారు.

అతన్ని చూడగానే గంగరాజు రాలెత్తిపోయాడు. "ఎప్పుడొచ్చారు? ఎప్పుడెల్తారు?" అడిగాడతడు నవ్వుతూ.

"మ...మ...రే..." గొణిగాడు.

స్వయానా తన ఆఫీసర్ బావమరిదా అప్రాచ్యుడు. బావకోసం ఆఫీస్‌కి ఎన్నోసార్లు వచ్చి, గంగరాజుని చూసాడు. తనని ఇక్కడ చూసిన సంగతి ఆయనకి వూదేస్తే...?

# ధర్మపథం | కలకాలం నిలిచే గ్రంథం

ఆ మధ్య ఒక సుప్రసిద్ధ విమర్శకులొకరు ఈ శతాబ్దంలో వెలువడిన గ్రంథాలలో ఏవి నిలవగలవో — తమ అభిప్రాయానుసారం వివరించారు. కొందరి రచనలు ఆ పట్టికలో చేరనందున ఆ రచయితలకు ఎక్కువ అసంతృప్తి కూడా కలిగింది.

రచన బాగా ఉంటే పదిమందీ మెచ్చుకుంటారు. శక్తి ఉన్న అభిమానులు సన్మానాలు జరిపిస్తారు. పుస్తకం ఎలా ఉన్నా, అధికారుల పలుకుబడీ, శ్రీమంతుల అభిమానం ఉన్నప్పుడు తాత్కాలికంగానైనా ముఖప్రీతి కయినా అభినందనాలు, సన్మానాలు లభించవచ్చును. వీటిలో ఏవీ స్థిరంగా నిలవగలవని చెప్పలేము. పుస్తకాలకు చాలా ఎక్కువ ప్రతులను అచ్చువేసి, బహుళ ప్రచారం చేసినా, గ్రంథాన్ని భద్రంగా దాచిపెట్టినా—అవి కలకాలం నిలవగలవని చెప్పలేము. వ్రాత పుస్తకాలు కొలదిగా ఉండడంవల్ల, అచ్చు పుస్తకాలుఅధికంగా ఉండడంవల్లముద్రిత గ్రంథాలుప్రచారం పొంది, స్థిరంగా ఉంటాయని చెప్పలేము.

గ్రంథం చిరకాలం ఉండడానికిఅచ్చుపడడం గాని, వ్రాత ప్రతిగా ఉండడంగాని, నలుగురి ప్రశంసలూ పొందడంగాని కారణంకానేకాదు.

అనాదులని చెప్పబడుతున్న వేదాలు ఇప్పటికీ నిలిచిఉన్నవి. ఇకమీదా నిలుస్తాయి. అధ్యయన, అధ్యాపనల మూలంగా వాటికి స్థిరత్వం సిద్ధించింది.

గురువు శిష్యునికి బోధిస్తే, ఆ శిష్యుడు తన శిష్యులకు బోధిస్తూ — పరంపరగా ఈ సంప్రదాయం సాగుచున్నందున అవి స్వర లోపం లేకుండా నిలిచి వున్నాయి. ఇట్లే మహామునుల సూత్రగ్రంథాలు, స్మృతులు, దర్శనాలూకూడా లిపిసంబంధం లేకుండానే స్థిరంగా ఉన్నాయి అంతేకాక—వ్రాతరూపంలో ఉండిన కాళిదాసాది మహాకవుల కావ్యాలు, నాటకాలు, లక్షణగ్రంథాలు చివరికి నిఘంటువులు కంఠస్థం అయినప్పుడే స్థిరత్వం పొందగలిగాయి.

పూర్వపు లిపులు ఇప్పుడు లేవు. కాలాన్ని బట్టి వాటిలో మార్పు వస్తూనే వుంటుంది. నన్నయనాటి తెలుగులిపికి, ఇప్పటి తెలుగు లిపికి ఎంతో వ్యత్యాసం ఉన్నది. లిపులు మారినా గ్రంథాలు మారవు. కారణం అవి పారప్రవచనాలలో ఉండడమే! ప్రసిద్ధ గ్రంథాలను ఆ యా ప్రాంతాలవారు ఆ యా లిపులలో వ్రాసుకుని చదువుకుంటున్నారు.

గ్రంథం నాలుగు కాలాలపాటు నిలవడానికి అది పార, ప్రవచనాలలో వుండాలి. స్త్రీల పాటలు వ్రాతలోగాని, ముద్రణలోగాని లేకున్నా ప్రచారంపొంది పరంపరగా వస్తున్నవి. పారప్రవచనాలలో ఉన్నవే స్థిరంగా ఉంటాయి. గ్రంథం పారప్రవచనాలలో ఉండాలంటే అది కొందరి ఆమోదాన్ని పొందితే చాలదు. జన సామాన్యపు ఆదరాన్ని చూరగొనాలి.

బులుసు వేంకటరమణయ్య

కొత్త సీరియల్
శ్రావణ సంధ్య
త్వరలో ప్రారంభం!

# యాదృచ్ఛికం

గంగరాజు వర్షంలో తడుస్తూనే పరిగెత్తాడు శివాజీ విగ్రహంవైపు, తన ఆఫీసర్ బావమరిదికి సరయిన సమాధానం ఇవ్వకుండా.

సోమవారం వుదయం నాంపల్లి రైల్వే స్టేషన్‌లో దిగాక, గంగరాజుకి మళ్ళీ భయం మొదలయింది. ఆఫీస్‌కి నిర్లిప్తంగావెళ్ళాడు. ఆఫీసర్‌కి ఈపాటికి తనుఆడిన అబద్ధం తెల్సిపోయి వుంటుందా? ఆ బావమరిది ఆదివారం చేరుకుసుంటే, తనకన్నా ఓరోజు ముందుగా ?......భయం క్రమంగా తగ్గింది.

ఆఫీస్‌లో అడుగుపెట్టాక మళ్ళీ భయం మొదలయింది గంగరాజుకి. పావుగంట తర్వాత ప్యూన్‌వచ్చి చెప్పాడు, ఆఫీసర్ పిలుస్తున్నారని.

గంగరాజు కాళ్ళు తడబడుతూంటే ఆఫీసర్ గదిలోకి అడుగుపెట్టాడు మేకపిల్లలా. ఆఫీసర్ పులిలా చూడలేదు.

"ఐయామ్ సారీ మిస్టర్ గంగరాజు." అంటూ గంగరాజు చేతిలో వుంచాడు ఆఫీసర్ రెండు కాగితాలని.

టెలిగ్రాంలు ఆ రెండూ. రెండూ ఇంటి నుంచి వచ్చినవే, గంగరాజు స్వగ్రామంనుంచి.

"ఫాదర్ సీరియస్. స్టార్ట్ ఇమ్మీడియట్లీ." అన్న ఆ మొదటి టెలిగ్రాం సరిగ్గా గంగరాజు శెలవుమీదవున్న మొదటిరోజు వచ్చింది, ఔరంగాబాద్‌లో గంగరాజు వున్నప్పుడు.

"సారీ. ఫాదర్ ఎక్స్‌పైర్డ్" అన్నది రెండవ టెలిగ్రాం గంగరాజు స్వగ్రామం నుంచి, గంగరాజు శెలవమీదవున్న ఆయిదవ రోజు, శుక్రవారం చేరింది ఆఫీస్‌కి—బొంబాయిలో వున్నప్పుడు.

తట్టుకోలేక, గంగరాజు ఆఫీసర్ ఎదురుగా వున్న కుర్చీలో కూలబడ్డాడు.

# హైదరాబాద్ నోట్ బుక్

(6వ పేజీ తరువాయి)

పత్రికా రచయిత గుణకర్మలు. ఇవి పూర్తిగా ఉన్నవాడు భీమ మహాకవి. కనుకనే సంవత్సరానికి రెండు కావ్య కన్యలకు వివాహాలు చేస్తున్నాడు. మిత్రులు, సహృదయులు శ్రీ జె. బాపురెడ్డి ఈ బొమ్మను స్వీకరించిన నెమ్మదితో ఇదే నా మొంటి ప్రతిభాప్రాశ్యం, ఇక పద్య అన్నారు. కావ్య కల్యాణాలకు ప్రభుత్వ నిషేధం లేదుగదా!

బొమ్మ కావ్యం కాళిదాసు మేఘ సందేశం లాగ ఉందని డాక్టర్ దివాకర్ల. అధ్యాత్మిక దృష్టి తొణికిసలాడుతున్నదని డాక్టర్ నాయని కృష్ణకుమారి, ఇత్రం మంజిల్‌లో వెలువడిన కావ్యంలో స్వర్గసుగంధాలున్నాయని శ్రీ దాశరథి, మపులికత ముప్పిరిగొన్నదని శ్రీ మాలె కొండయ్య, డాక్టర్ అరిపిరాల విశ్వం ప్రసంగించిన పిమ్మట శ్రీ పాలగుమ్మి విశ్వనాథం బొమ్మలోని కొన్ని గేయాలను కమ్మగా పాడారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు స్వాగత వాక్యాలతో ఆరంభమైన సభ ఆయన కృతజ్ఞతా వచనాలతోనే సమాప్తమయింది.

ఉపశ్రుతి:

"ఏమిటండీ, 'ఆంధ్రప్రదేశ్' అవతరించి ఎన్నో ఏళ్లయినా, తిరుమల దేవస్థానం, పెన్నారు సదివంటి మాటల ఉచ్చారణ మారలేదు?" అని అడిగాడు ఒక అధికార భాషాభిమాని. నేను సమాధానం చెప్పేంతలో పక్కన ఉన్న పెద్దమనిషి "అయ్యా, అది కాంపోసిట్ ఆంధ్రప్రదేశ్ వాసన. పిల్ల వచ్చినా పుట్టింటి పెంపు వాసన పోనేత ఉందిగదా!" అన్నారు.